**SVLNS Govt Degree College, Bheemunipatnam 2024-25**

**EVIDENCES OF ACTIVITIES**

**Intercollegiate Volley Ball Tournament Andhra**

30 Andhra University affiliated colleges participated in the tournament including 20 men colleges and 15 women colleges

Respected Member of Legislative Assembly Shri Ganta Srinivas Rao (MLA) inaugurated the event

nnedaily@gmail.com RNI No. APTEL / 2018 / 75411

నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

NATIONAL NEWS EXPRESS TELUGU DAILY

పురోగతిపై కమిటీ ఆధ్వర్యంలో సమీక్షించారు. కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు వెళ్తోంది.

## భీమిలి డిగ్రీ కాలేజీలో ఏయు లెవెల్ వాలీబాల్ టోర్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే గంట





భీమునిపట్నం,ఎన్ఎన్ఇ న్యూస్:

ఆంధ్ర యూనివర్సిటీ అంతర కళాశాల వాలీబాల్ టోర్నమెంట్ మెన్ అండ్ విమెన్ 2024 ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమిలి ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని బెలూన్లు వదలి ప్రారంభించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలు శారీరక ఉల్లాసంతో పాటు మానసిక వికాసాన్ని కలిగిస్తాయని ప్రస్తుత ప్రభుత్వం ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ స్పోర్ట్స్ కోటాను రెండు శాతం నుంచి మూడు శాతం పెంచిందని ఈ సందర్భంగా అతను తెలియజేశారు.

అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల మాట్లాడుతూ ఈ కళాశాల ఆటలకు ప్రాధాన్యతిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ టోర్నమెంట్ కు పురుష మరియు స్త్రీ జట్లు 52 పాల్గొన్నాయి. సుమారు 500 క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడాకారులకు ఈ రెండు రోజులు భోజన సదుపాయాలను బోర శ్రీనివాస్ రెడ్డి కళాశాల పూర్వ విద్యార్థి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆంధ్ర యూనివర్సిటీ,%శ్రీ% ఏ.పల్లవి హెచ్ఓడి డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేష న్ ఆంధ్ర యూనివర్సిటీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది, పుర ప్రముఖులు,విద్యార్థి విద్యార్థులు అనేక మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముగిసిన అంతర కళాశాల వాలీబాల్ టోర్నమెంట్

**భీమునిపట్నం డెక్కన్ న్యూస్:** భీమిలి ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర కళాశాల వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నేటితో ముగిశాయి. ఈ పోటీలలో మహిళా విభాగం నుండి మొదటి బహుమతిని విశాఖ ఉమెన్స్ కాలేజ్ వారు గెలుచుకున్నారు. ద్వితీయ స్థానంలో ఏయూ ఆర్ట్స్ ఎండ్ కామర్స్ జట్టు నిలిచింది. తృతీయ స్థానం ఏ ఎం ఏ ఎల్ డిగ్రీ కళాశాల అనకాపల్లి జట్టు దక్కించుకుంది. పురుషుల విభాగంలో మొదటి బహుమతిని ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ ఎండ్ కామర్స కాలేజ్ జట్టు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎలమంచిలి జట్టు వాళ్ళు గెలుచుకున్నారు.



తృతీయ బహుమతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు జట్టు గెలుచుకుంది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్ విజయ మోహన్, డైరెక్టర్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆంధ్ర యూనివర్సిటీ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి, బోర శ్రీనివాసరెడ్డి పూర్వ విద్యార్థి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# ముగిసిన వాలీబాల్ పోటీలు



**విజేతలకు బహుమతులిస్తున్న ప్రొఫెసర్ విజయమోహన్**

**ప్రజాశక్తి -భీమునిపట్నం** : స్థానిక ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రాయూనివర్సిటీ అంతర్ డిగ్రీ కళాశాలల వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. ఉమ్మడి విశాఖ, విజయనగరం జిల్లాల పరిధిలో 35 కళాశాలల నుంచి 20పురుషులు, 15మహిళాజట్లు పోటీల్లో పాల్గొన్నాయి.

మహిళల విభాగంలో విశాఖ మహిళా కళాశాల జట్టు విజేతగా నిలవగా రన్నరప్‌గా ఎయు ఆర్ట్స్ అండ్ కామర్స్ జట్టు, తృతీయ స్థానంలో అనకాపల్లి ఎఎంఎఎల్ కాలేజీ జట్లు నిలిచాయి.

పురుషుల విభాగంలో ఆంధ్రా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల జట్టు విజేతగా నిలవగా ద్వితీయ, తృతీయస్థానాల్లో ఎలమంచిలి, అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నిలిచాయి. విజేతలయు ఎయు డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్, ప్రిన్సిపాల్ ఆర్ మంజుల, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ విష్ణుమూర్తి, పూర్వ విద్యార్థి బి శ్రీనివాసరెడ్డి బహుమతులు అందజేశారు.

# INDUCTION Program for Newly Admitted students(2024-25)




# Awareness Program on Disaster Management



# Constitution Day

nnedaily@gmail.com RNI No. APTEL / 2018 / 75411

నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

NATIONAL NEWS EXPRESS TELUGU DAILY

శివరామకృష్ణ ఎదుర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో ఘనముగా రాజ్యాంగ దినోత్సవం



**భీమునిపట్నం,ఎన్ఎన్ఇ న్యూస్:**

స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆర్ట్స్ విభాగము వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల అధ్యక్షతన రాజ్యాంగ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి సహదేవుడు భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను ప్రాముఖ్యతను విద్యార్థులు అందరికీ తెలియజేశారు .తదనంతరము, రాజనీతి శాస్త్ర విభాగం ఇన్చార్జ్ కె పార్వతీదేవి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రతిజ్ఞ అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## Awareness on Celebrating Ganesh Chaturthi in Eco Friendly Manner



**Sagar Theera swachhata at Bheemili Beach:- 03-07-2024**





# New Desktop Computers installed in  JKC

